# ప్రభురాత్రి భోజనము

# COMMUNION

## ఉపోద్ఘాతము:

మానవ జ్ఞానమునకు అందనటువంటి యదార్ధతను మించినట్టి వివరణలు ఎన్నో లేఖనములు కల్గిఉన్నాయి. మనము పరిశీలించినట్లైతే, మానవ జ్ఞానముతో విభేదించు విషయములు 'Paradox' కల్గియుంటుంది. ఆధ్యాత్మిక విషయమలందు మనం దేవుని చిత్తము నందు నమ్మకముంచవలెను. మరియు దేవుని వాక్యమును విశ్వాసముతో నమ్మవలెను. విశ్వాసమనునది మానవ జ్ఞానమునకు మించిన విషయములను గ్రహించును.

దేవుని వాక్యము మనకు దయచేయబడుట తోడనే విశ్వాసము దానిని అంగీకరిచును దేవునిలోనున్న ముగ్గురు వ్యక్తులను అనగా త్రిత్వమును మనము నమ్ముచున్నాము ఇది ఒక Paradox మనం గ్రహించలేని ఈ విషయమును విశ్వాసము వలననే అంగీకరించగలము. యేసును దేవునిగాను, నరునిగాను మనము నమ్ముచున్నాము. ఆయనకు రెండు అనగా దైవ మానవ లక్షణములు కలవు. ఒకే మనుష్యునిలో దైవ లక్షణము, మానవ లక్షణము కలిగియుండుటను మన జ్ఞానము గ్రహించలేదు. కాని ఇది యేసులో ఖచ్చితముగా ఉన్నది. దేనినైతే జ్ఞానము "అసాధ్యము" అని చెప్పుందో, దానిని విశ్వాసము "నమ్ముచున్నాను" అని చెప్పుంది.

దేవుని వాక్యము దేనిని బోధించునో, దానిని విశ్వాసంతో మనము అంగీకరించవలెను. ప్రభురాత్రి భోజనములో మనకు మర్మము మరియు రెండూ కలవు. దేని విషయమైన ఆయన వాక్యము మనము నమ్మవలెను బాలుడైన సమూయేలు "చిత్తము ప్రభువా నీ దాసుడు ఆలకించుచున్నాడు" అని చెప్పిన విధముగా మన ఆలోచనా పద్ధతి ఉండవలెను. మనము వినుటకు ఇష్టపడతూ నమ్మకమైన హృదయములతో అంగీకరించువారముగాను ఉండెదము.

## క్రీస్తు మాటలు:

ప్రభురాత్రి సంస్కారమును గూర్చి బోధను మత్త 26:26-29, మార్కు 14:22-25, లూకా 22:19-22, I కొరింథీ 11:23-30, I కొరింథి10:14-22 లలో చూడగలము. ఈ లేఖనములలో ప్రభువు రొట్టెను గూర్చి " ఇది నా శరీరము అనియు, ద్రాక్షారసమును గూర్చి " ఇది నా రక్తము" అనియు చెప్పుట మనము స్పష్టముగా చూడగలము. ఆయన తన శిష్యులతో రొట్టెను తినుటను గూర్చి, పాత్రలోనిది త్రాగుటను గూర్చి చెప్పియున్నాడు. ప్రభురాత్రి భోజనంలోని నాలుగు పదార్ధములను గూర్చి ఆయన వివరించియున్నాడు. రొట్టె, ద్రాక్షారసం, ఆయన శరీరము మరియు ఆయన రక్తము, ఇక్కడ రెండు భౌతికమైన పదార్ధములు మరియు పరలోక సంబంధమైన పదార్ధములున్నవని మరియు వాటిలో మనం పాలు పొందుచున్నామని చెప్పగలము. అనేకుల పాపక్షమాపణ నిమిత్తము ఇవ్వబడిన ఆయన శరీరము, మరియు చిందించబడిన ఆయన రక్తమును మనం ప్రభురాత్రి భోజనంలో ఎప్పుడైతే స్వీకరిస్తామో, దేవుని వాక్యము సువార్తలో చెప్పబడిన రీతిగా అప్పుడు ఈ పరిశుద్ధ కార్యంలో ప్రభువు విశ్వాసులకు పాపక్షమాపణను గూర్చిన భరోసా ఉంటుందని ప్రభువు చెప్పెను. మనం దీనిని ఆయన జ్ఞాపకార్ధముగా చేయునప్పుడు, ఆయన మరణమును జ్ఞాపకము చేసికొనవలెను, పాపక్షమాపణ ద్వారా ఆదరించదము. మనం ఎంత తరచుగా దీనిని తిని త్రాగుదుమో, మన రక్షణ గూర్చిన కార్యము లో మనకున్న విశ్వాసమును ప్రకటించుచున్నాము.

## లేఖనము లేఖనమును వివరిస్తుంది:

పరిశుద్ధ గ్రంథము తనను తానే వివరిస్తుందని మనం గట్టిగా నమ్ముచున్నాము. కఠినముగా నున్న కొన్ని విషయములను విశ్వాసం ద్వారా అర్థం చేసికొనుటకు మనం మరి ఎక్కువగా ధ్యానించవలెను. వాక్యమునందు పాలు ఉన్నవి మరియు వాక్యము నందు మాంసము ఉన్నది. కాని అన్నిటిని మించి "ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. II పేతురు 1:20

ప్రభురాత్రి భోజనము గూర్చి ఇవ్వబడిన వాక్యములో అవి ఏ అర్థముతో ఇవ్వబడినవో, అదే అర్థముతో మనం వాటిని గ్రమించుచున్నాము. వాటిని సందర్భానుసారంగా అర్థం చేసికుంటాము. మరియు వేరే వచనభాగములననుసరించి వాటిని అర్థం చేసికుంటాము. ఆసందర్భము కాని, ఇతర పేరాలు గాని ఆ వాక్యమును (మాటలను) ఉపమాన రీతిగా వివరిస్తే తప్ప, మనం సహజంగా వాటిని అక్షరార్థముగా అర్థం చేసుకుంటాము.

ఏసు " ఇది నా శరీరరము ........ ఇది నా రక్తము" అని చెప్పెను ఈ సందర్భంలో ఈ మాటలను వేరే లేఖనభాగముల నుండి ఉపమాన రీతిగా అర్థం చేసికొన నవసరము లేదు. అయితే దురదృష్టకరముగా అనేక మంది సంస్కరింపబడిన ప్రొటస్టెంట్స్ "ఇది నా శరీరమును సూచించు చున్నది." అని, ఇది నా రక్తమును సూచించున్నది" అని ఏసు చెప్పుచున్నట్లు అర్థము చేసి కొనుచున్నారు. కాని వారి "కారణమును" సమర్ధంచుటకు సరియైన ఆధారమేదీ లేదు. హేతువు అనగా హేతువే వారి కారణము ఈ మర్మమును అంగీకరించలేదు. కనుక దీనిని వారు ఊహత్మకమైన రీతిలో వివరిస్తారు.

## రొట్టె మరియు ద్రాక్షారసము కన్న ఎక్కువ:

కొరింథీ 11:27 లో పౌలు " కాబట్టి ఎవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువు యొక్క శరీరమును గూర్చి రక్తమును గూర్చియు అపరాధియగును." ఈ వ్యక్తి రొట్టె మరియు ద్రాక్షారసమును అగౌరపరచుటను బట్టి సిగ్గుపడడు, అది బుద్ధిహీనతమై ఉన్నది. కేవలం రొట్టె మరియు ద్రాక్షారసము కన్న ఎంతో గొప్పదైయున్నది. లేని యెడల పౌలు అవిధముగా చెప్పెడివాడు కాదు.

ఒకడు అది ప్రభువు శరీరమని, రక్తమని వివేచింపక తిని త్రాగువానిని గూర్చి పౌలు "శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడని" I కొరింథీ 11:29లో చెప్పుచున్నాడు. అది కేవలం రొట్టె మరియు ద్రాక్షా రసము అయిన యెడల ఇది చాలా కఠినమైన మాట. కొరింథీ సంఘములో పౌలు 'తీర్పు' ఎలా ఉంటుందో వివరిస్తూ "ఇందువలననే మీలో అనేకులు బలహీనులును, రోగులునై యున్నారు". అని I కొరింథీ 11:30 లో చెప్తున్నాడు. కొరింథీ వ్యక్తులు వారి పాపములను బట్టి పశ్చాత్తాప పడకయే ప్రభురాత్రి భోజనంలో పాలు పంపులు పొందిన యెడల, వారు అ పాత్రులౌతారు. వారు క్రీస్తు యొక్క శరీరము మరియు రక్తము ద్వారా కలుగు పాపక్షమాపణ యందు విశ్వసించక ప్రభుని బల్లను అగౌరపరచిరి. ఇది వారిని తీర్పులోనికి తెచ్చెను.

I కొరింథీ 10 అధ్యా. లో పౌలు మనము రొట్టెలో పాలు పంచుకొనుటను గూర్చి అది "క్రీసు శరీరముతో పాలిభాగస్తులమగుట" యని తెల్పుచున్నాడు. పాపక్షమాపణ కొరకు ఆయన రక్తమాంసములలో పాలిభాగస్తులమగుట అనగా రొట్టె, ద్రాక్షారసములలో పాలుపంపులు పొందవలెనన్న దానికి ఇంతకన్న స్పష్టమైన వివరణ ఏముంటుంది?

## దేవుని వాక్యములోని శక్తి:

క్రీస్తు మాటలు విని విశ్వసించి రొట్టె ద్రాక్షారసంలలో మనము పాలిభాగస్థులమగు వరకు అవి మామూలు రొట్టె, ద్రాక్షారసంలే. వాటిని మనం స్వీకరించగానే క్రీస్తులో మనం పొందిన దేవుని కృపను నిరూపిస్తూ, దేవుడు మన విశ్వాసమును బలపరచు సాధనముగా మార్చబడుతాయి. మనం దేవుని వాక్యం వినినప్పుడు పరిశుద్ధాత్మ మన హృదయంలో పని చేస్తుంది. ప్రభు రాత్రి భోజనం లో కూడా దేవుని వాక్యం విని, పాలిభాగస్తులమైనప్పుడు పరిశుద్ధాత్మ మన హృదయం మీద పనిచేస్తుంది.

చాలా మంది క్రైస్తవులు ప్రభుని బల్లవలన పాపక్షమాపణ కలుగదని చెప్పుదురు. వారు క్రీస్తు శరీరము మరియు రక్తము తినుటకు ఇవ్వబడినట్లయితే అది నర భక్షకత్వం అవుతుంది అంటున్నారు. వీరు దేవుని వాక్యంలోని శక్తిని చాలా తక్కువగా అంచనా వేస్తున్నారు. ఆ మాటలు ఏమి వివరిస్తున్నాయి అను దానికన్న దేవుని వాక్యంలోని అర్ధమేమిటో వారు గ్రహించాలి, ఇక్కడ వారు దేవుని వాక్యానుండే దీనిని తీసుకుంటున్నారు.

రోమన్ కేథలిక్ సంఘం బోధకుడే రొట్టెను మరియు ద్రాక్షారసమును శరీరముగాను, రక్తముగాను మారుస్తాడని బోధిస్తుంది. లేఖనములలో దీనిని సమర్ధించు ఆధారమేమైనా ఉన్నదా? వారు అసంపూర్ణమైన పాపక్షమాపణ మాత్రమే దీనిలో కలదని చెప్పుదురు. లేఖనము అలాంటి యోగ్యతను కలిగించుటలేదు. ప్రభురాత్రి భోజనం నిర్వహించుట అనగా క్రీస్తు మరల సిలువ త్యాగము చేయుట అని బోధించుట ఎంతో దురదృష్టకరము. క్రీస్తు శరీరముగా మార్చబడినది కనుక వారు రొట్టెను కూడా ఆరాధించుదురు. ఇది విగ్రహారాధన. దేవుని వాక్యమునకు వీరు కలుపుచున్నారు.

దేవుని వాక్యమునకు కలపకయు, తీసివేయకయు లూథరన్ సంఘము స్పష్టముగా అనుసరించుచున్నది. ప్రభుని బల్లలో దేవుని శక్తిని చూచుచున్నాము. ఇది ఒక కృపాసహిత మాధ్యమమై యున్నది. పాపక్షమపణ నిమిత్తము క్రీస్తు రక్తము, శరీరములలో ఒక మర్మమైన రీతిలో దేవుడు అనుగ్రహించు చున్నాడు.

వాక్యమునుసరించి ఏసు చేసిన విధంగా మనం పులియని రొట్టె, ద్రాక్షరసముల నుపయోగించవలెనని మా కోరిక.

వారికి అనుకూలమైన రీతిలో ప్రతి సంఘము ప్రభు సంస్కారమును తరచుగా జరుపుటకు స్వేచ్ఛయున్నది. సాధారణముగా మేము నెలకొకసారి జరుపుదుము, వ్యాధి గ్రస్తులకు, బాధింపబడిన వారికి వ్యక్తిగత ప్రభుని బల్ల ఏర్పాటు ఉన్నది.

గురువారము పస్కాపండుగ దినమున పైగదిలో ప్రభువు తనకు సన్నిహితముగా ఉన్నవారికి ప్రభురాత్రి భోజనము ఇచ్చెను. దేవుని గొఱ్ఱె పిల్ల యందు విశ్వాస ముంచి, పాపములు ఒప్పుకొని, అది ప్రభువు శరీరము, రక్తమని వివేచించు వారికిచ్చి మేము అభ్యాసము చేయుచున్నాము. మా సహవాసమునకు చెందిన ఒక వ్యక్తి ఎవరైతే మాతో కలసి దేవుని వాక్యము అంగీకరిస్తారో, అది ప్రభుని రక్తము, శరీరమని వివేచించి తమపాపముల నిమిత్తము పశ్చాత్తాపపడుదురో, అతనికి ప్రభురాత్రి సంస్కారమునకు అంగీకరిస్తాము.

"దేవుడు మనలను ఈ లాగు
ప్రేమింపగా మనమొకనినొకడు
ప్రేమింప బద్ధులమైయున్నాము".
I యోహాను 4:11.

ప్రభుని బల్లను గూర్చి కనబడుక్రైస్తవ్యములోని మూడు ఉద్దేశ్యములు

| | సంఘము | సంస్కరించబడినది | లూథరన్ | రోమన్ కేథలిక్ |
|---|---|---|---|---|
| 1. | ఇవ్వబడిన పదార్థములు | రొట్టె & ద్రాక్షారసము | రొట్టె & ద్రాక్షరసం శరీరం & రక్తము | శరీరం & రక్తము |
| 2. | బోధయొక్క పేరు | ప్రాతినిధ్యానము | నిజంగా ఉండుట | ఒక పదార్థము మరొక దానిగా మారుట. |
| 3. | ప్రభురాత్రి భోజనం యొక్క ఉపయోగం | క్షమాపణ లేదు | క్షమాపణ | పాక్షిక క్షమాపణ |
| | | లేఖనం నుండి తీసుకొనుట | లేఖనం మీద ఆధారపడును | లేఖనమునకు వేరొకటి కలిపెను. |